10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 8 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


ప్రభుత్వ భూముల పట్ల రెవెన్యూ అధికారులు చిత్తుశుద్దిని కోల్పోయి విధులు నిర్వర్తిస్తున్నారు.. ఈ క్రమంలో చిత్ర విచిత్రంగా వ్యవహరిస్తున్నారు.. భూ పరిరక్షణ అధికారులే, చట్టంలోని లొసుగులతో కబ్జాదారులకు కట్టబెట్టడం పరిపాటిగా మారింది.. ఉన్నతాధికారులు ఆదేశిస్తేనే చర్యలు తీసుకునే స్థితిలో దుండిగల్ రెవెన్యూ అధికారులు ఉండటం గమనార్హం.. ప్రభుత్వ భూమి కబ్జా ఏదైనా పాక్షిక చర్యలే..! ఒకటికి రెండుసార్లు పైఅధికారులు చెబితేనే చర్యలు తీసుకుంటారా..? మరోవైపు ఏళ్ళు గడుస్తున్నా కొద్ది ప్రభుత్వ భూములు అంతరించి పోతున్నాయి.. రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు ఏ మేరకు సహకరిస్తున్నారో బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి ఒక ఉదాహరణగా చెప్పవచ్చు..! అందుకు 227 కబ్జాలపై తరచూ చర్యలు మొరాయించడమే..! గత నవంబర్ 25న సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై పాక్షిక చర్యలు అధికారుల చేతివాటానికి నిదర్శనం.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 7:

# తహశీల్దార్ సారూ..!

# ఈ అక్రమ షెడ్డుపై చర్యలేవి..?




227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుపై,గత నవంబర్ 25న రెవెన్యూ మొక్కుబడి చర్యలు ఇలా..

నాడు

- 227 ప్రభుత్వ భూమిలో నోటీసులిచ్చిన షెడ్డుపై.. నవంబర్ 25న మొక్కుబడి చర్యలు..
- తహశీల్దార్ అండతో..?షెడ్డును కూల్చివేసిన కొద్ది భాగాన్ని పునర్నిర్మాణం..

- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు..
- 400 గజాల సర్కారు స్థలంలో బిల్డర్ సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు నిర్మాణం..
- షెడ్డు పూర్తయ్యే వరకూ సహకరించిన దుండిగల్ రెవెన్యూ అధికారులు..
- 400 గజాల ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ షెడ్డుకు 2024 మే 7న తహశీల్దార్ నోటీసు..
- పది రోజుల గడువుతో 2024 మే 17 వరకు అక్రమ షెడ్డు ఖాళీ చేయాలని నోటీసులో పేర్కొన్న ఎమ్మార్వో..
- ఆరు నెలలు గడిచినా తహశీల్దార్ చర్యలు లేకపోగా.. పక్కనే సీసీరోడ్డు నిర్మాణం..
- "పెన్ పవర్" దినపత్రికలో అక్రమ షెడ్డుపై వరుస కథనాలతో అదనపు కలెక్టర్ దృష్టికి..
- అదనపు కలెక్టర్, ఆర్డీవో ఆదేశాలతో..! గత నవంబర్ 25న రెవెన్యూ బలవంతపు కూల్చివేతలు..?
- నోటీసులు ఇచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై రెవెన్యూ అధికారుల మొక్కుబడి చర్యలు..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 10 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 Sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిగా అక్రమ షెడ్డుకు ఇచ్చిన నోటీసు..

-2లో

నేడు



కూల్చివేసిన అక్రమ షెడ్డు పునర్నిర్మాణం.. తాజాఫోటో..

## రేషన్ కార్డులేని వారికి శుభవార్త... మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ




- మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం
- దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను కోరిన పౌరసరఫరాల శాఖ
- మార్పులు అవసరమైన వారికీ అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు

-మిగతా 3లో

## అంతర్జాతీయ కరాటే పోటీలో.. 4వ తరగతి విద్యార్థి ప్రతిభ..




మాస్టర్ వేణు కుమార్‌తో కరాటేలో ప్రతిభ కనబరిచిన దండుగుల శశిదర్..

- విశాఖపట్నంలో రెండవ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ హైపర్ "కప్-2025"..
- అండర్-10 సంవత్సరాల విభాగంలో పోటీపడిన దండుగుల శశిధర్..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఫిబ్రవరి 7: అంతర్జాతీయ కరాటే పోటీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం కేంద్రంగా నిర్వహించిన రెండవ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ హైపర్ "కప్-2025" పోటీలో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లోని ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థి ప్రతిభ కనబరిచాడు.. ప్రగతి విద్యానికేతన్‌లో 4వ తరగతి చదువుతున్న దండుగుల శశిధర్.. అండర్-10 సంవత్సరాల విభాగంలో పోటీపడి, శశిధర్ మూడో స్థానంలో నిలిచి విజయం సాధించాడు.. నిరుపేద వడ్డెర కులానికి చెందిన శశిధర్ కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం స్థానికులు, తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. సెన్సి కరాటే దో నిర్వాహకులు వేణు కుమార్ మాస్టర్ శిక్షణలో గత కొన్ని రోజులుగా దండుగుల శశిధర్ శిక్షణ పొందుతున్నాడు..

# తహశీల్దార్ సారూ..! ఈ అక్రమ షెడ్డుపై చర్యలేవి..?



మూడు నెలల క్రితం కూల్చివేసిన బీఆర్ఎస్ నేత అక్రమ కట్టడం.. ఫైల్‌ఫోటో..



సర్వే నెంబర్ 131 ప్రభుత్వ భూమిలో తాజా ఆక్రమణలు కూల్చివేత..



కూల్చివేసిన బీఆర్ఎస్ నేత అక్రమ నిర్మాణంలో పరదాల చాటున పనులు..

**ఏదిఏమైనప్పటికీ సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు విషయంలో..! రెవెన్యూ అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుంది..! ముఖ్యంగా బహుదూర్‌పల్లి ప్రభుత్వ భూముల కబ్జాలో రెవెన్యూ అధికారుల జోక్యం అంతగా ఉండటం లేదని తాజాగా రుజువైంది.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 128 పట్టాభూమి పేరుతో 131 ప్రభుత్వ స్థలం కలుపుకుని ఓ బీఆర్ఎస్ నాయకుడు నిర్మించిన అక్రమ నిర్మాణాలకు "రెవెన్యూ ఎన్ఓసి లేదు..మున్సిపల్ అనుమతులు లేవు.. హెచ్ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాలతో సుమారు మూడు నెలల క్రితం కూల్చివేతలు చేపట్టగా.. సదరు బీఆర్ఎస్ నేత పలుకుబడితో మళ్ళీ నిర్మాణ పనులు చేపట్టడం, మున్సిపల్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.. ఇదిలా ఉండగా సర్వే నెంబర్ 131 ప్రభుత్వ భూమిలో తాజాగా ఐరన్ రేకుల ఫెన్సింగ్‌తో సుమారు 4 ఎకరాలు కబ్జాకు సిద్ధపడగా..! బీజేపీ నేత ఆకుల సతీష్ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో..! అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ సూచనతో దుండిగల్ గండిమైసమ్మ మండలం రెవెన్యూ అధికారులు ఫెన్సింగ్ పూర్తిగా తొలగించారు..**

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు "పోరంబోకు" భూమిగా పేర్కొంటూనే, రెవెన్యూ హెచ్చరిక బోర్డులు, అక్రమ షెడ్లకు నోటీసులు జారీచేస్తున్న అధికారులు.. చర్యలు మాత్రం మొక్కుబడిగా ఉంటున్నాయి..ఇదే సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి హైకోర్టు పరిధిలో ఉండగానే.. 2022 నుండి 2023 అక్టోబర్ వరకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేసింది దుండిగల్ రెవెన్యూ అధికారులే.. ఆతర్వాత 2024 జనవరి 8న 227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు 4 ప్లాట్‌లను మేడ్చల్ ఎస్ఆర్‌వో కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లతో మొదలై ఏడాది చివరి వరకు రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కొనసాగించారు.. ఈ వ్యవహారాన్ని "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం..! నిప్పులపై నీళ్ళు చల్లినట్లు 2024 జూన్ 28న "మేడ్చల్ జిల్లా రిజిస్టార్‌కి" 7 పేజీల లేఖాస్త్రంతో మమా అనిపించారు.. అయినప్పటికీ నవంబర్ నెల వరకు 227 ప్రభుత్వ భూమిలో రిజిస్ట్రేషన్‌లు కొనసాగటం కొస మెరుపు..



పూర్తిగా రేకులు తొలగించిన దృశ్యం..





రేకులు తొలగించి, ఐరన్ స్తంభాలు వదిలేసిన రెవెన్యూ..

## నోటీసులు ఇచ్చిన షెడ్డుపై..నవంబర్ 25న పాక్షిక చర్యలు..

దుండిగల్ రెవెన్యూ అధికారులు తలుచుకుంటే కబ్జాకు కాదేది అనర్హం అన్నట్టు తయారైంది.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో 400 గజాల్లో బడా బిల్డర్ సురేందర్ రెడ్డి నిర్మించిన అక్రమ షెడ్డుకు దుండిగల్ తహశీల్దార్ మతీన్ 2024 మే 7న నోటీసు జారీచేశారు.. 10 రోజుల వ్యవదిలో షెడ్డును ఖాళీచేసి తొలగించాలని అందులో పేర్కొన్నారు.. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు మరిచారా..? లేక మరేదైనా కారణమో తెలియదు కానీ..!నోటీసులు ఇచ్చి ఆరు నెలలు గడిచినా చర్యల ఊసేలేదు..! చివరికి పలుమార్లు "పెన్ పవర్" దినపత్రికలో, 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్లు, కంటైనర్‌లతో ఆక్రమణ అంటూ..! వరుస కథనాలతో జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా..!గత నవంబర్ 25న అక్రమ కంటైనర్‌లు తొలగించిన దుండిగల్ రెవెన్యూ అధికారులు.. సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు మాత్రం ఫోటోషూట్ చర్యలతో వెనుదిరిగారు..! అదంతా అక్రమ నిర్మాణ దారులతో అధికారులు కుదుర్చుకున్న ఒప్పందంగా స్పష్టతను ఇస్తుంది..!

## వెంటనే పునర్నిర్మాణం.. నేటికీ చర్యల్లేవు..

సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుకు ఏమేరకు ఒప్పందం కుదుర్చుకున్నారో కానీ..! దుండిగల్ రెవెన్యూ అధికారుల అండ లేకుండా, సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డును సేఫ్ జోన్‌లో ఉంటుందా..? నవంబర్ 25న పాక్షిక చర్యలతో వెళ్ళి పోయిన రెవెన్యూ అధికారులు..నవంబర్ 25న ప్రశ్నించిన మీడియాకు పిట్టకథ చెప్పారు.. షెడ్డులో పరికరాలు ఉన్నాయి ఖాళీచేసి కూల్చివేస్తామని కహాని వినిపించారు.. ఖాళీ చేయడానికి మరీ రెండు నెలల సమయమా తహశీల్దార్ సారు.. మీకు గుర్తుందో లేదో 2024 మే 7న జారీచేసిన నోటీసులోనూ 10 రోజుల్లో ఖాళీ చేయాలని పేర్కొన్న విషయం మరిచిపోయారు కాబోలు..

# అమెరికా బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు



హైదరాబాద్ పెన్ పవర్:అమెరికా బహిష్కరణకు గురైన వారి తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల తరలింపులో భాగంగా ఇదివరకే 104 మంది భారతీయులను అమెరికా వెనక్కి పంపింది. ఈ నేపథ్యంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో ఎంతమంది ఉన్నారనే విషయాన్ని విదేశాంగ శాఖ వెల్లడించింది.

అదే సమయంలో, భారతీయులను సంకెళ్లతో తరలించిన అంశంపై కూడా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ విషయమై అమెరికా వద్ద తమ ఆందోళనను తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

# లావణ్య కథ చాలా ఉంది

**హైదరాబాద్, ఫిబ్రవరి 7**లావణ్య – మస్తాన్ సాయిల వ్యవహారం టాలీవుడ్ లో మరోసారి సంచలనంగా మారింది. మస్తాన్ సాయి దగ్గర దాదాపు 300 మంది అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు, దానికి సంబంధించిన హార్డ్ డిస్క్ ను పోలీసులకు అందజేసి, లావణ్య కంప్లైంట్ చేయడం, అందులో భాగంగా బిగ్ బాస్ కంటెస్టెంట్, ఆర్జే శేఖర్ బాషా పేరు కూడా ఇందులో విన్పించడం జరిగింది. ఈ నేపథ్యంలోనే తాజాగా శేఖర్ బాషా తనపై వచ్చిన ఆరోపణల గురించి స్పందిస్తూ, లావణ్య పై మరోసారి షాకింగ్ ఆరోపణలు చేశారు.తాజాగా ఇంటర్వ్యూలో "లావణ్య పోలీసులకు అందజేసిన హార్డ్ డిస్క్ లో మస్తాన్ సాయి, మీరు ఆమెను డ్రగ్స్ కేసులో ఇరికించాలని మాట్లాడుకున్న కాల్ రికార్డు కూడా ఉంది. మీరు నిజంగానే మస్తాన్ సాయికి సపోర్ట్ చేశారా?" అనే ప్రశ్న ఎదురయింది శేఖర్ కు. దీనిపై ఆయన స్పందిస్తూ "లావణ్య ఒక పోలీస్ ఆఫీసర్ని హనీ ట్రాప్ చేసి వాడుకుంది. మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను నాకు సహాయం చేయండి అంటూ చండాలంగా మాట్లాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి పలు వీడియోలను, రహస్యాలను మస్తాన్ సాయి బయట పెట్టడానికి ప్రయత్నించాడు. నాతో పాటు ఇలాంటి రహస్య వీడియోలను మరి కొంతమందికి కూడా అతను పంపించి ఉండొచ్చు. అయినంత మాత్రాన దాన్ని డీలింగ్ అంటారా? మస్తాన్ సాయి నాకు ఎన్నో సాక్ష్యాలు పంపించారు. మస్తాన్ సాయి నన్ను అడిగింది ఏంటంటే... కొంతమంది జర్నలిస్టులతో పాటు వీళ్ళు కూడా ఒక పబ్లో పార్టీ చేసుకుంటారు. అక్కడ ఎలాగైనా ఈ అమ్మాయిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవాలి అని అడిగాడు" అంటూ మస్తాన్ సాయి అడిగిన హెల్ప్ ఏంటో వెల్లడించారు. "నిజానికి ఈమెపై ఇప్పటిదాకా 8 ఎఫ్ఐఆర్లు ఉన్నాయి. కానీ ఇప్పటిదాకా ఎందుకు పోలీసులు ఆమెను అరెస్ట్ చేయలేదు. ఒక్క ఎఫ్ఐఆర్ ఫైల్ చేయించగానే మస్తాన్ ను మాత్రం ఎందుకు అరెస్ట్ చేశారు? దీన్ని గమనిస్తే మీరు పోలీసులతో ఆమె కన్వర్జేషన్ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఆమె పోలీసులను మాత్రమే కాదు విలేకరులను కూడా తన వశం చేసుకోవడం వల్ల ఆమెకు ఆపోజిట్ గా వార్తలు స్ప్రెడ్ చేయలేకపోతున్నారు. పార్టీ చేసుకున్నప్పుడు లావణ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టిద్దామని మస్తాన్ నన్ను సహాయం అడిగాడు. ఆ టైంలో వాళ్లు డ్రగ్స్ తీసుకుంటారు కాబట్టి అలా చేయాలని అనుకున్నాము. ఆ పార్టీకి ఎంట్రీ కోసమే నన్ను హెల్ప్ అడిగారు తప్ప నాకు డ్రగ్స్ తో సంబంధం లేదు" అంటూ శేఖర్ భాష లావణ్య గురించి పలు విస్తుపోయే నిజాలను బయట పెట్టారు.గత ఏడాది టాలీవుడ్ హీరో రాజ్ తరుణ్ తనను మోసం చేశాడంటూ లావణ్య రోడ్ ఎక్కింది. గర్భవతిని చేసి, హాస్పిటల్లో రహస్యంగా అబార్షన్ చేయించాడని, వేరే హీరోయిన్ వల్ల తనను దూరం పెట్టాడని, తన దగ్గర లక్షల్లో డబ్బులు తీసుకున్నాడని షాకింగ్ ఆరోపణలు చేసింది. ఈ వ్యవహారంలోనే మస్తాన్ సాయి, శేఖర్ బాషా డిబేట్ కూడా తెగ వైరల్ అయింది. రెండు రోజుల క్రితం లావణ్య 300 మంది అమ్మాయిలు ప్రైవేట్ వీడియోలను మస్తాన్ సాయి ఒక హార్డ్ డిస్క్ లో సేవ్ చేశాడని చెప్పి, దాన్ని ఇవ్వకపోతే తనను చంపేస్తున్నాడని బెదిరిస్తున్నాడు అంటూ మస్తాన్ సాయిపై నార్సింగ్ పోలీసులకు కంప్లైంట్ చేసింది. అలాగే శేఖర్ – మస్తాన్ సాయి తనను డ్రగ్స్ కేసులో ఎలాగైనా ఇరికించాలని ప్లాన్ చేసుకుంటున్నట్టు మాట్లాడిన కాల్ రికార్డును కూడా అప్పగించింది. దీంతో ఇప్పటికే మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, శేఖర్ బాషాపై కూడా కేసు నమోదు చేశారు.

# వారంలోగా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:పెద్దపల్లి:** ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కేటాయింపులకు బ్యాంకు గ్యారంటీలను వారంలోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు.

శుక్రవారం అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కేటాయింపు బ్యాంకు గ్యారంటీ లపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపు కోసం 125 మంది రైస్ మిల్లర్లలో 15 మంది మాత్రమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించడం జరిగిందని, మిగిలిన రైస్ మిల్లర్లు వారం రోజులు బ్యాంకు గ్యారంటీ లను సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.బ్యాంకు గ్యారంటీల జారీ అంశంలో వివిధ బ్యాంకులలో ఆలస్యం అవుతుందని రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా , బ్యాంకు గ్యారంటీల జారీ విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ జారీ అంశంలో బ్యాంకుల నుంచి ఏదైనా ఇబ్బంది ఉంటే లేదు బ్యాంక్ మేనేజర్ దృష్టికి వెంటనే తీసుకుని వెళ్లాలని అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు వారం రోజుల గడువులోగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన బ్యాంకు గ్యారంటీ లను ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గేతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ కార్యవర్గంతో పాటు పలు అంశాలపై ఖర్గేతో చర్చించారు.ఎస్సీ వర్గీకరణ, కుల గణన అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని నిర్ణయించినట్లు ఖర్గేకు వెల్లడించారు. సూర్యాపేటలో ఈ నెలలో నిర్వహించనున్న బీసీ కుల గణన బహిరంగ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏప్రిల్లో గజ్వేల్లో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు రావాలని ఖర్గేను ముఖ్యమంత్రి కోరారు. ం

## విజయ్ దేవరకొండ సహా ప్రముఖులు ప్రయాణించాల్సిన విమానంలో సాంకేతిక లోపం... టేకాఫ్ కాని స్పైస్ జెట్ ప్లేన్

హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండతో సహా పలువురు ప్రముఖులు ప్రయాణించాల్సిన స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అది శంషాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ కాలేదు. దీంతో ఆ విమానంలో ప్రయాణించాల్సిన వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు రూ.30 వేలు వెచ్చించి టిక్కెట్లు కొనుగోలు చేసినప్పటికీ విమానం టేకాఫ్ కాకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.స్పైస్ జెట్ విమానం శంషాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సి ఉండగా, ఉదయం 9 గంటలకు టేకాఫ్ కావాల్సిన విమానం సాంకేతిక సమస్య కారణంగా నిలిచిపోయింది. ఈ విమానంలో పలువురు సినీ ప్రముఖులతో పాటు, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా ఉన్నారు.

## రేషన్ కార్డులేని వారికి శుభవార్త... మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ


హైదరాబాద్ పెన్ పవర్:రేషన్ కార్డులు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రజలకు ఊరటనిచ్చింది. లబ్ధిదారుల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను పౌరసరఫరాల శాఖ కోరింది. రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇదివరకే విడుదల చేసింది. ఇదిలా ఉండగా, కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో మార్పులు, చిరునామా మార్పులు, ఇతర వివరాల నవీకరణలను కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేసుకునే వెసులుబాటును కల్పించింది.కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, దీనికి నిర్దిష్టమైన గడువు అంటూ ఏమీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డును అందిస్తామని తెలిపింది.

# ప్రధాని మోదీని కలిసిన అక్కినేని కుటుంబం



**హైదరాబాద్ పెన్ పవర్:**అక్కినేని కుటుంబం ఈరోజు ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ప్రధానిని కలవడానికి నాగార్జున, అమల, కొత్త జంట నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ భేటీలో వారు అక్కినేని బయోగ్రఫీపై వస్తున్న పుస్తకం గురించి చర్చించినట్లు సమాచారం. అటు, అక్కినేని కుటుంబం పార్లమెంట్ కు కూడా వెళ్లింది. వారు పార్లమెంటులో దిగిన ఫొటోలు బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా అవుతున్నాయి. ఇక ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. దాంతో అక్కినేని ఫ్యామిలీ సోషల్ మీడియా వేదికగా మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

# అమెరికాలో ఆత్మహత్య చేసుకున్న తెలుగు విద్యార్థి



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తుమ్మేటి సాయికుమార్ రెడ్డి అనే విద్యార్థి న్యూయార్క్ లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. సాయి ఆత్మహత్యతో అతని మిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషయం వారి తల్లిదండ్రులకు తెలియదు. సాయి ఫోన్ లాక్ చేసి ఉండటంతో... కుటుంబ సభ్యులకు ఎలా తెలియజేయాలో తెలియక మీడియాకు సమాచారం అందించారు.

సాయికుమార్ రెడ్డి ఓ వైపు చదువుకుంటూనే మరోవైపు పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్నాడు. అతడి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులకు కష్టాలు మొదలయ్యాయి. పార్ట్ టైమ్ జాబ్ చేసే వారి పరిస్థితి దయనీయంగా మారింది. పార్ట్ టైమ్ జాబ్స్ లేకపోవడం... ఎడ్యుకేషన్ లోన్ చెల్లించాల్సి రావడంతో తెలుగు విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడికి తట్టుకోలేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు.

# జైశంకర్ కు దమ్ము లేదు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** ఇటీవల అమెరికా నుండి భారత పౌరులను బేడీలు వేసి మరీ అమెరికా మిలటరీ విమానంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, కేంద్రంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ నేడు దేశవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చింది.ఏ తప్పు చేయని భారత పౌరులను అమెరికా నుండి నిర్దాక్షిణ్యంగా బేడీలు వేసి బలవంతంగా తరలించడంపై తెలంగాణ కాంగ్రెస్ భగ్గుమంది. అమెరికాలోని భారతీయులను అక్రమ వలసదారులుగా పేర్కొంటూ అవమానకరంగా కాళ్ళకు, చేతులకు బేడీలు వేసి ఇండియాకు తరలించడంపై ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ వద్ద శుక్రవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ హనుమంతరావు, పలువురు నేతలు పాల్గొన్నారు.నిరసన కార్యక్రమంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు ప్రధాని నరేంద్ర మోదీ భయపడుతున్నారని, విశ్వ గురువులుగా పేరుగాంచిన మోడీ ఇప్పుడెందుకు భయపడుతున్నారంటూ ప్రశ్నించారు.

కేంద్ర విద్యా శాఖ మంత్రి జైశంకర్ పూర్తిగా విఫలమయ్యారని, అమెరికాను ప్రశ్నించే దమ్ము విదేశాంగ మంత్రికి కూడా లేనేలేదన్నారు. రష్యా, ఉక్రెయిన్ దాడులను నిరోధించినట్లు గొప్పలు చెప్పుకున్న ప్రధాని, ప్రస్తుతం అమెరికాలో ఉన్న భారతీయులను బేడీలు వేయకుండా తీసుకురాలేరా అంటూ ప్రశ్నించారు.అమెరికా ఎన్నికల సమయంలో.. భారతీయులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రచారం చేశారని, ఎన్నికైన అనంతరం మాట మార్చారన్నారు. అమెరికాలో ఉంటూ సరైన పత్రాలు లేని 104 మంది భారతీయులను అమెరికా ప్రభుత్వం ఇండియాకు పంపగా, భారతీయులను టెర్రరిస్టుల వలె బేడీలు వేసి తీసుకురావడం ఎంతవరకు సబబన్నారు. కుంభమేళాను చూపిస్తున్న మోడీ మీడియాకు, 14 మంది భారతీయుల పరిస్థితి కనిపించడం లేదా అన్నారు.

ఇప్పటికైనా అమెరికాకు గులాంగిరి చేసే విధానాన్ని బీజేపీ మానుకోవాలని అలీ హితువు పలికారు. కేంద్ర ప్రభుత్వం ఇండియన్స్ ని సేఫ్ గా తరలించడంలో విఫలం అయిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 44,000 మందిని విదేశాల్లో ఉన్న జైళ్ల నుండి రాష్ట్రానికి తీసుకువచ్చామని, కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నట్లయితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదంటూ షబ్బీర్ అలీ అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు చేతులకు బేడీలు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు.

# కుంభమేళాలో పాక్ హిందువులు... ఈ ఫీలింగ్ చాలా అద్భుతంగా ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు!

- యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా
- దేశ విదేశాల నుంచి క్యూ కడుతున్న భక్తులు
- పాకిస్థాన్ నుంచి కుంభమేళాకు వచ్చిన 68 మంది హిందువులు
- హిందు మతం గొప్పతనాన్ని మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం దక్కిందని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు క్యూ కడుతున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు దాయాది పాకిస్థాన్ నుంచి 68 మంది హిందువులు కూడా ప్రయాగ్‌రాజ్ వచ్చారు. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడి ఘాట్‌లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాము సింధ్ ప్రావిన్స్ నుంచి వచ్చామని చెప్పారు. జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే ఈ పవిత్ర సందర్భాన్ని మిస్ చేసుకోకూడదనే ఉద్దేశంతో ఇండియాకు వచ్చినట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమం ద్వారా హిందు మతం గొప్పతనాన్ని తొలిసారిగా మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం దక్కిందన్నారు. హరిద్వార్ వెళ్లి తమ పూర్వీకుల అస్థికల్ని గంగలో కలిపామని వారు చెప్పారు. ఈ ఫీలింగ్ చాలా అద్భుతంగా ఉందంటూ పాక్ హిందువులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, గత నెల 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఈ నెల 26 వరకు జరగనుంది. 45 రోజుల పాటు జరిగే కుంభమేళాకు దాదాపు 40 కోట్ల మంది వరకు భక్తులు రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా, ఇప్పటికే 30 కోట్లకు పైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ వెల్లడించింది.

# మస్తాన్‌సాయి వ్యవహారంలో కీలక పరిణామం

- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసిన అధికారులు
- మస్తాన్‌సాయి డ్రగ్స్ దందాపై ఆరా తీస్తున్న యాంటీ నార్కోటిక్ బృందం
- కీలక ఆధారాలు సేకరించిన అధికారులు




**హైదరాబాద్ పెన్ పవర్:**రాజ్ తరుణ్, లావణ్య కేసుతోపాటు యువతుల ప్రైవేటు వీడియోలను సేకరించి బెదిరింపులకు పాల్పడుతున్న మస్తాన్ సాయి అరెస్టు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో యాంటీ నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. మస్తాన్‌సాయి డ్రగ్స్ దందా గురించి యాంటీ నార్కోటిక్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించారు. టాస్క్‌ఫోర్స్‌తో కలిసి సైబరాబాద్ నార్కోటిక్ బ్యూరో పనిచేస్తోంది. లావణ్య ఫిర్యాదుతో పోలీసులు మస్తాన్‌సాయిని అరెస్ట్ చేశారు. నార్సింగి పోలీసులు అతడిని ఏడు రోజుల కస్టడీకి కోరారు. ఈ విచారణలో తెలంగాణ న్యాబ్ పోలీసులు పాల్గొననున్నారు. మరోవైపు, మస్తాన్‌సాయి నిర్వహించిన డ్రగ్స్ పార్టీల్లో పాల్గొన్న వారికి అధికారులు నోటీసులు ఇవ్వనున్నారు.

# ప్రచారం చేసుకుంటేనే భవిష్యత్తు

**హైదరాబాద్ పెన్ పవర్:**మూడు దశాబ్దాల వర్గీకరణ పోరాటానికి ముగింపు పలుకుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన కూడా చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్ర కుల సర్వే నిర్వహించి, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)లో ఉప వర్గీకరణను అమలు చేసేందుకు చారిత్రాత్మక చొరవ తీసుకున్నందుకు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అభినందించింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన విషయం ప్రజలకు చేరవేసేలా కాంగ్రెస్ అధినాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఎస్సీ వర్గీకరణపై మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక రూపొందించింది. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ చేస్తూ.. కేబినెట్ సబ్ కమిటీ, ఏకసభ్య కమిషన్ ఇచ్చిన ప్రతిపాదనలకు సభ్యులంతా మద్దతు తెలిపారు. గ్రూప్-1లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను చేర్చారు. వారికి ఒక శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-2లో మాదిగలతో పాటు 18 ఉపకులాలను చేర్చారు. వీరికి 9శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-3లో మాలలతో పాటు 26 ఉప కులాలు చేర్చారు. వీరికి 5శాతం ప్రతిపాదించారు. మొత్తం 15శాతం రిజర్వేషన్ మూడు గ్రూపులుగా విభజించింది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ శాసనసభ, శాసన మండలి ఆమోదం తెలిపాయి.ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని.. దేశంలోనే వర్గీకరణ అమలుచేసే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించిన ఏకసభ్య కమిషన్ వర్గీకరణ చేయాలని సిఫారసు చేసిందని అన్నారు. అమలుపై ప్రతిపాదనలు చేస్తున్నానని వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు.

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వేపై మీటింగ్‌లో ఆరు గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది.కులగణన ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కులగణన చట్టబద్ధం అయినా కాకపోయినా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలన్నారు. రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృతి చేయాలన్నారు. ఈ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు సీఎం రేవంత్. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్ని గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.


ప్రజలకు చేస్తున్న మంచి పనులను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్ళేలా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఫిబ్రవరి నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో నిర్వహించే సభలకు అధినాయకత్వాన్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని.. ఈ బహిరంగ సభకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తామన్నారు. అలాగే, సూర్యాపేటలో బీసీ బహిరంగ సభకు రాహుల్ గాంధీని తీసుకువస్తామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. న్యూఢిల్లీలోని పార్టీ నాయకత్వాన్ని సంప్రదించిన తర్వాత వేదికలు, తేదీలను నిర్ణయిస్తామన్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన మార్పును అణగారిన వర్గాలకు వివరించడానికి ఇది ఒక అవకాశమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది.ఇదిలావుంటే, తెలంగాణ 1997 నుండి ౹ాఅ వర్గీకరణ కోసం డిమాండ్ ఉంది. 1997లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఓఖీఖూ) వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ , షెడ్యూల్డ్ కులాలలోని మాదిగ, దాని ఉప కులాలకు మరిన్ని ప్రయోజనాలను కోరుతూ ఉద్యమానికి నాయకత్వం వహించారు. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాల్లో ౹ాఅ వర్గీకరణ డిమాండ్ పెరుగుతూ వచ్చింది.

# రతన్ టాటా వీలునామాలో.. రహస్య వ్యక్తికి రూ. 500 కోట్లు!

**వేల కోట్ల రూపాయల ఆస్తిని సోదరుడు జిమ్మీ టాటాతో పాటు తన సహాయకులకు వీలునామా రాసిన టాటా**

**మోహన్ దత్తా అనే వ్యక్తికి రూ. 500 కోట్లు రాశారంటున్న మీడియా వర్గాలు**

**ట్రావెల్ ఏజెన్సీని నిర్వహిస్తున్న మోహన్ దత్తా**



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశం గర్వించదగ్గ ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మృతితో యావత్ దేశం కంటతడి పెట్టింది. గొప్ప మానవతామూర్తిగా, సమాజ సేవకుడిగా పేరుగాంచిన రతన్ టాటా తనకున్న వేల కోట్ల ఆస్తిని సోదరుడు జిమ్మీ టాటాకు, తన వద్ద పని చేస్తున్న వారికి, పెంపుడు శునకాలకు కూడా వీలునామా రాశారు. తాజాగా బయటకు వచ్చిన ఆయన వీలునామా చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఒక రహస్య వ్యక్తికి తన ఆస్తిలో రూ. 500 కోట్లు ఇవ్వాలని వీలునామాలో ఆయన పేర్కొన్నట్టు సమాచారం. జంషెడ్ పూర్ కు చెందిన ట్రావెల్స్ వ్యాపారి మోహన్ దత్తానే ఆ రహస్య వ్యక్తి అని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. టాటా వద్ద ఆరు దశాబ్దాలకు పైగా మోహన్ దత్తా నమ్మకంగా పని చేశారు. దత్తాకు చెందిన 'స్టాలియన్ ట్రావెల్ ఏజెన్సీ' 2013 నుంచి తాజ్ సర్వీసెస్ తో కలిసి పని చేస్తోంది. టాటా గ్రూప్ అధికారులు చెపుతున్న వివరాల ప్రకారం... టాటా కుటుంబానికి దత్తా చాలా సన్నిహితంగా ఉండేవారు. రతన్ టాటా మరణించినప్పుడు ఆయనతో తనకున్న సాన్నిహిత్యం గురించి దత్తా మాట్లాడుతూ... టాటా తనకు 24 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచి తెలుసని చెప్పారు. తాను జీవితంలో ఎదగడానికి టాటా ఎంతో సాయం

## 'స్పార్క్ క్యాట్' తో స్మార్ట్ ఫోన్ యూజర్లు బహుపరాక్




**హైదరాబాద్ పెన్ పవర్:**స్మార్ట్ ఫోన్ యూజర్లకు మరో ముప్పు వచ్చి పడిందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్తగా స్పార్క్ క్యాట్ అనే వైరస్ స్మార్ట్ ఫోన్లలోకి చొరబడి వ్యక్తిగత సమాచారాన్ని కాజేస్తోందని, తద్వారా తీవ్ర నష్టం కలుగుజేస్తోందని అంటున్నారు. ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'కాస్పర్ స్కై' చెబుతున్న వివరాల ప్రకారం... ఈ స్పార్క్ క్యాట్ వైరస్ మాల్వేర్ రకానికి చెందినది. ఇప్పటికే దీన్ని 28 యాప్ లలో గుర్తించారు. వీటిలో 10 ఆండ్రాయిడ్ యాప్ లు కాగా, మిగిలిన 8 ఐఓఎస్ యాప్ లు. ఈ స్పార్క్ క్యాట్ వైరస్ ఫోన్లలోని స్టోరేజిలోకి వెళ్లి స్క్రీన్ షాట్లను, ఇతర ఇమేజ్ లను స్కాన్ చేయడం ద్వారా డేటా తస్కరిస్తుంది. ముఖ్యంగా, ఫోన్లలోని క్రిప్టో కరెన్సీ వివరాల గురించి శోధిస్తుంది. ఇది ఎంత తెలివైనది అంటే... అనేక ప్రపంచ భాషలను చదవగలుగుతుంది. ఆప్టికల్ క్యారెక్టర్ రికాగ్నిషన్ (ఓసీఆర్) టెక్నాలజీ ఉపయోగించి ఇమేజ్ లలో ఉన్న టెక్స్ట్ ను సంగ్రహిస్తుంది. ఆ వివరాలను హ్యాకర్లకు చేరవేస్తుంది. అందుకే, ఇటీవలే ఏవైనా అనుమానాస్పద థర్డ్ పార్టీ యాప్ లను ఫోన్లలో ఇన్ స్టాల్ చేసుకుని ఉంటే, వాటిని తొలగించాలని నిపుణులు చెబుతున్నారు.

## హైదరాబాద్ వండర్ లా లో కపుల్స్ కోసం అదిరిపోయే డిస్కౌంట్స్..




**హైదరాబాద్ పెన్ పవర్:**వాలెంటైన్స్ డే వచ్చేస్తోంది.. ప్రేమికుల రోజును చిరకాలం గుర్తుండిపోయేలా జరుపుకునేందుకు ప్రేమ జంటలు ప్లాన్ చేసుకుంటున్నాయి.హెూటళ్లు, రెస్టారెంట్లు, గిఫ్ట్ షాపులు, కాఫీ షాపులు.. ఇలా అన్ని చోట్ల వాలెంటైన్స్ వీక్ మొదలైనప్పటి నుండి లవర్స్ ని అట్రాక్ట్ చేసేందుకు రోజుకో కొత్త ఆఫర్స్ దర్శనమిస్తున్నా యి. ఈ క్రమంలో ఇండియాస్ లార్జెస్ట్ అమ్యూజ్మెంట్ పార్క్ వండర్ లా కూడా లవర్స్ కోసం అదిరిపోయే ఆఫర్స్ ప్రకటించింది.. ఫిబ్రవరి 7 నుండి 16 వరకు, ఈ పార్క్ జంటలకు ప్రత్యేకమైన ఆఫర్లతో స్పెషల్ ప్రోగ్రామ్స్ నిర్వాశిస్తోంది.ఫిబ్రవరి 7 నుండి 14 వరకు వాలెంటైన్స్ డే స్పెషల్ అట్రాక్షన్ కింద స్కై వీల్ డైన్‌ను లాంచ్ చేస్తోంది, దీని ద్వారా కపుల్స్ సిటీ అందాలను వీక్షించటంతో పాటు చిరకాలం గుర్తుండిపోయే డైనింగ్ అనుభవాన్ని పొందొచ్చు. ఫిబ్రవరి 14న, వేవ్ పూల్ డిన్నర్ లో భాగంగా మ్యూజిక్, ఎమ్సీ ఆధ్వర్యంలో స్పెషల్ ప్రోగ్రాం కండక్ట్ చేస్తోంది. వాలెంటైన్స్ డే తర్వాత సింగిల్స్ కోసం కూడా స్పెషల్ ప్రోగ్రామ్స్ ప్లాన్ చేసింది వండర్ లా... ఫిబ్రవరి 15న %ణజీ% ఈవినింగ్ పేరుతో కోసం ప్రత్యేకంగా మ్యూజికల్ నైట్ ప్రోగ్రాం నిర్వహిస్తోంది వండర్ లా.అంతే కాకుండా వండర్లా టిక్కెట్లపై కపుల్స్ పాస్‌లపై 35 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తోంది. అదనంగా, ఫిబ్రవరి 7 నుండి 14 వరకు ఆన్‌లైన్ బుకింగ్‌లకు ప్రత్యేకమైన ఫుడ్, టికెట్ కంబోస్ కూడా ప్రకటించింది.

## తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ ఇచ్చిన 420 అబద్ధపు హామీల పాపానికి ఇప్పటివరకు 420 మంది రైతులు బలయ్యారని కేటీఆర్ ఆరోపించారు. అసమర్థులు అధికార పీఠమెక్కి అన్నదాతలను బలిపీఠం ఎక్కిస్తున్నారు. రుణమాఫీ, పెట్టుబడి సాయం అందించక పోవడం వల్లే ఈ అనర్థాలు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరు పెడుతోంది ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చి అన్నదాతల ఆత్మహత్యలను ఆపండి అని ట్వీట్ చేశారు.

## గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్..

## ముగ్గురు విద్యార్థులు అస్వస్థత

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలోని పలు గురుకుల స్కూల్ లో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు పునావృతం కావొద్దని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించినా..ఫుడ్ పాయిజన్ ఘటనలు మాత్రం ఆగడంలేదు. తాజాగా మరో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యింది.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులకు వాంతులు, విరోచనాలు రావడంతో వెంటనే సిబ్బంది చికిత్స కోసం గుడూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రయాగ్ రాజ్ ఫ్లైట్ ఆలస్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో శుక్రవారం ప్రయాణికులు. శంషాబాద్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లాల్సిన విమానం నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విమానంలో టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ సహా పలువురు సినీ ప్రముఖులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నారు.కాగా, విజయ్ తన తల్లితో కలిసి యూపీ ప్రయాగ్ రాజ్‌లోని కుంభమేళాకు హాజరయ్యేందుకు బయలుదేరారు. ఇంతలోనే విమానం సాంకేతిక లోపంతో ఎయిర్ పోర్టులోనే చిక్కుకుపోయారు. ఫ్లైట్ ఆలస్యం కావడంపై విజయ్ సహా ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య తలెత్తితే ముందస్తు సమాచారం ఇవ్వాలని కనీసం సమాచారం లేకుండా ఇలా గంటల తరబడి వెయిట్ చేయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. స్పెషల్ ఫ్లైట్ అని చెప్పి ఒక టికెట్‌కి రూ.30,000 తీసుకుంటున్నా ఇంత ఆలస్యం ఏంటని నిలదీస్తున్నారు. సుమారు 5 గంటలకు పైగా విమానాశ్రయంలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

## బీఆర్ఎస్ 10 ఏళ్లలో ప్రజలకు ఇల్లు ఇవ్వలేదు, రేషన్ కార్డు ఇవ్వలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధవారం నాడు గాంధీభవన్లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత మీడియాతో మాట్లాడారు.గ్రామస్థాయిలో దరఖాస్తులను స్వీకరించతో పాటు గాంధీభవన్లో కూడా మంత్రులుగా దరఖాస్తులను స్వీకరిస్తున్నాం. నేను రెండోసారి మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం కోసం గాంధీభవన్ కి వచ్చాను. గతంలో ఏ పార్టీలో ఇటువంటి వ్యవస్థ లేదు.. ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావాణిని వారానికి రెండుసార్లు నిర్వహిస్తున్నాం. ప్రధానంగా భూ సామాజిక సమస్యలే అధికంగా వస్తున్నాయి. ఒకరి భూమి మరొకరి పేరు మీద నమోదయిందని ఫిర్యాదులు వస్తున్నాయి. కెసిఆర్ హయాంలో రుణమాఫీ కానీ ఎంతో మంది రైతులు తమ రుణాలను మాఫీ చేయాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేశాం. కెసిఆర్ హయంలో 2016లో తీసుకున్న రుణాలు లక్షల మంది రైతులకు మాఫీ కాలేదు. 10 ఏళ్లలో ప్రజలకు ఇల్లు ఇవ్వలేదు, రేషన్ కార్డు ఇవ్వలేదు. అందుకే ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు.

# కాళేశ్వరంలో కలెక్టర్ పర్యటన...




**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్:** కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంభాభిషేక మహోత్సవాలు రంగ రంగ వైభవంగా ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు.

శుక్రవారం కాళేశ్వర దేవస్థానంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యటించారు. 9వ తేదీన మహా కుంభాభిషేకం ముగింపు కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రద్దీకి తగినట్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నుండి ప్రారంభమైన మహా పట్టాభిషేకం మహోత్సవాలు పండితుల మంత్రోచ్చారణల మధ్య అరుదైన ఘట్టానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన మహా పట్టాభిషేకం, కుంభాభిషేక పూజా కార్యక్రమాలు 9వ తేదీ ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ నేపథ్యంలో గోదావరి ఘాట్ వద్ద స్నాన ఘట్టాలు పరిశీలించిన కలెక్టర్, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

### ప్రధాన ఏర్పాట్లు:

వాహన పార్కింగ్

భక్తుల వాహనాల గోదావరి ఘాట్ వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి కేటాయించిన పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలకు వాహనాలను మళ్లించాలని ఆదేశించారు.

### పారిశుధ్య కార్యక్రమాలు

పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు 70 మంది పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా పంచాయతి అధికారి, డివిజనల్ పంచాయతి అధికారి, ఎంపిడిఓ, ఎంపీవో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు 4 సెక్టార్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

రెండు షిఫ్టుల్లో కార్యక్రమాలు చేపట్టేందుకు 4 మంది ఎంపీవోలు పర్యవేక్షణకు. నియమించామని తెలిపారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలు తరలింపుకు 2 ట్రాక్టర్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### మంచినీటి సరఫరా:

రెండు ట్యాంకర్ల ద్వారా ఆలయ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించామని, అలాగే ప్రధాన కూడళ్లల్లో మంచినీటి సరఫరా చేపట్టినట్లు తెలిపారు.

### ఆరోగ్య సేవలు:

అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రాథమిక చికిత్స కోసం అవసరమైన మందులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు మహాదేవ పూర్ లోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో బెడ్లు కేటాయించినట్లు తెలిపారు.

భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని ఆదేశించారు. నిరంతర గస్తీ ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావులేకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత ప్రాంతం దాటి భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, గజ ఈతగాళ్ళు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. 9వ తేదీన ఆలయ ప్రధాన ద్వారం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మహేష్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 70 భాగాలుగా మాధవి శరీరం

**హైదరాబాద్ పెన్ పవర్:** మీర్‌పేట్‌లో భార్యను చంపి.. ముక్కలు ముక్కలు చేసిన గురుమూర్తి కేసుకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో చాలా స్పష్టంగా వారి ఇద్దరికీ ఉన్న విభేదాల గురించి ప్రస్తావించారు. గురుమూర్తి ఆర్మీలో పనిచేసి ప్రస్తుతం ఆఖీఆలో సెక్యూరిటీగా పనిచేస్తున్నాడు. అయితే ఆర్మీలో రిటైర్ అయిన తర్వాత స్థానికంగా జిల్లెలగూడలో ఆయన నివాసం ఉంటున్నాడు. భార్యభర్తలది ఒకే ఊరు. అయితే సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం గురుమూర్తి కుటుంబానికి? మాధవి కుటుంబానికి తీవ్రస్థాయిలో గొడవలు జరిగాయి. కుటుంబ విషయాలపై ఐదు సంవత్సరాల క్రితం సొంత ఊరిలో పంచాయతీ నిర్వహించారు. పెద్దల సమక్షంలో వీరి పంచాయతీ నడిచింది. ఈ ఘటన తర్వాత గురుమూర్తి మళ్లీ అత్తగారింటికి వెళ్లలేదు. భార్యను వెళ్లనివ్వలేదు.జనవరిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎప్పుడు గురుమూర్తి ఇంటికే కాకుండా తన ఇంటికి సైతం తీసుకెళ్లాలని మాధవి గురుమూర్తిని పట్టుబట్టింది.. ఇదే విషయంపై జనవరి 15న ఇద్దరికీ తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. పండుగకి కూడా తనను ఇంటికి పంపించకపోవడంపై మాధవి గురుమూర్తితో వాగ్వావాదానికి దిగింది. ప్రతిసారి ఏ పండగ వచ్చినా గురుమూర్తి ఇంటికే దంపతులు వెళుతుండేవారు. అయితే సంక్రాంతి పండుగకు ఈసారైనా తనను తన ఇంటికి పంపించాలని మాధవి గురుమూర్తిని కోరింది. దీనికి గురుమూర్తి ఒప్పుకోకపోవడంతో మాధవి ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురుమూర్తితో గొడవపడింది. దీనికి స్పందించిన గురుమూర్తి "ఇంత జరిగిన కూడా ఏ మొహం పెట్టుకొని సొంత ఊరికి తీసుకెళ్లమంటున్నవ్ " అంటూ మాధవిపై ఆవేశంతో ఊగిపోయాడు.ఈ గొడవ జరుగుతున్న క్రమంలోనే మాధవి గొంతు నలిమి గోడకేసి కొట్టాడు. దీంతో మాధవి స్పాట్లోనే చనిపోయింది. మాధవి చనిపోయినట్లు ఆధారాలు లభించకుండా ఉంటే అందరూ నమ్ముతారు అని భావించిన గురుమూర్తి చనిపోయిన మాధవి మృతదేహన్ని కిచెన్‌లోకి తీసుకువచ్చి ఒక్కొక్క శరీర భాగాన్ని ముక్కలు ముక్కలుగా కోసుకుంటూ వచ్చాడు. అలా మొత్తం 70 భాగాలుగా శరీరాన్ని కట్ చేశాడు.. ఆ తర్వాత మాధవి కనిపించడం లేదంటూ వారి తల్లిదండ్రులకు ఫోన్ చేయటంతో వారు మీర్పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తుంటే అసలు విషయం బయటపడింది. కేసులో గురుమూర్తిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కలెక్టర్ పర్యటన

**సిద్దిపేట పెన్ పవర్::**వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని రైతులకు అత్యధికంగా లాభం చేకూర్చేనీదుకు ఉపయోగ పడేలా విద్య నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు.

శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామ పరిధిలోగల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ మొత్తం విద్యాలయం 110 ఎకరాల విస్తీర్ణం లో ఉందని ఇందులో వ్యవసాయ పాలిటెక్నిక్, వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉందని, పాలిటెక్నిక్ లో పదవ తరగతి తర్వాత ఇక్కడ 2సంవత్సరాల కోర్సు ని అందిస్తున్నట్లు కళశాల ప్రిన్సిపల్ శ్రీదేవి కలెక్టర్ కి తెలిపారు. తరగతి గదులు, లాబొరేటరీ గదులు అన్ని పరిశీలించారు.

పాలిటెక్నిక్ విద్యార్థులతో కాసేపు ప్రశ్నలు అడుగుతు, వారితో చర్చించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల యొక్క ముడి పదార్థాల అవసరాలను తీర్చడం, ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ప్రబలమైన రంగంమని ఎందుకంటే జనాభాలో అధిక శాతం మంది జీవనోపాధి కోసం వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారన్నారు.



ఇంటిగ్రేటెడ్ సేద్యం వ్యవస్థలు, మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్ ద్వారా నీటి నిర్వహణ సహా సమగ్ర నీటి నిర్వహణ కార్యకలాపాలు, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సహించడం, ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుదల, ఫీల్డ్ స్థాయిలో శిక్షణలు మరియు ప్రదర్శనలు సమీకృత పోషక నిర్వహణ మరియు ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ పద్ధతులు స్వీకరించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించాలనే లక్ష్యంగా ఉండాలన్నారు.

వ్యవసాయ ఉత్పత్తిలో స్థిరత్వాన్ని నిర్ధారించడం మరియు పెరుగుతున్న జనాభా యొక్క ఆహార అవసరాన్ని తీర్చడానికి బయో-కంట్రోల్ ఏజెంట్ల ఉత్పత్తి మరియు పంపిణీ లక్ష్యంగా రసాయన రసాయనాల నుండి పర్యావరణాన్ని కాపాడటంతోపాటు, సాగు ఖర్చు తగ్గించడం మరియు లాభాలను పెంపొందించడం ద్వారా రసాయనిక పురుగుమందుల మీద రైతులు ఆధారపడటాన్ని తగ్గించడం. సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ యొక్క విశ్లేషణాత్మక నివేదిక ఆధారంగా రైతులకు సూచనలు చేయడం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా బదిలీ చేయడానికి అన్ని రైతులకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేశారన్నారు. ఈ రెండు సంవత్సరాల కోర్సులో ప్రతి అంశాన్ని క్లుప్తంగా నేర్చుకుని వ్యవసాయంలో ఒక నూతన ఒరవడులను సృష్టించి రైతులకు లాభం చేకూర్చేలా మీ విద్య కొనసాగాలని అలాగే సబ్జెక్ట్ నేర్చుకోవాలనే ఆసక్తి మీలో ఉండాలని వ్యవసాయ కోర్సు అనేది మారుతున్న కాలంతో పాటు మన ఆలోచన విధానం కూడా ఎప్పుడు డెవలప్ చేసుకుంటు ఉండాలనీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలి...




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలపై భారాలు మోపే విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ప్రజలపై విద్యుత్ భారాలు వేయవద్దని,విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తుగ్గలి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రోడ్డుపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,కార్మికులు,ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసారు.విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు ముందుగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం చిన్న,మధ్య తరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని,నివాస గృహాలకు మీటర్లు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు.వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారని,వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయని ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాడు వైసిపి,నేడు తెలుగుదేశం,జనసేన పార్టీలు ఈ మీటర్లను కొనసాగించడం గర్హనీయం అన్నారు.ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ట్రూ అప్ చార్జీల భారం వేస్తున్నారని ద

మరోవైపు స్మార్ట్ మీటర్లు బిగిస్తూ ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను వంచించటం తగదని అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు,ట్రూ అప్ చార్జీల అంశంపై వైసిపి దారిలోనే తెలుగుదేశం ప్రభుత్వం ప్రయాణిస్తున్నదని ఈ అంశాలపై ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి స్మార్ట్ మీటర్లు ఆపాలని,ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో హమాలీస్ యూనియన్ నాయకులు ఈశ్వరప్ప మరియు గ్రామ ప్రజలు కృష్ణ,ముత్యాలయ్య, హనుమంతు,శీను,రంగప్ప రాజు, బొగ్గుల నగేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలోని సూరం చెరువుపై హైడ్రా ఫోకస్.. 60 ఎకరాలు ఉండాల్సింది 25ఎకరాలే మిగిలింది..

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో చెరువుల పరిరక్షణకు నడుం బిగించిన హైడ్రా దూకుడు పెంచింది.. తాజాగా మహేశ్వరంలోని తుక్కుగూడ మునిసిపాలిటీలో సూరం చెరువును పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్.సూరం చెరువు 60 ఎకరాలకు పైగా ఉండేదని.. ప్రస్తుతం 25 ఎకరాల చెరువు మిగిలిందని అన్నారు కమిషనర్ రంగనాథ్. సూరం చెరువుకు సంబంధించిన భూమి కబ్జా చేశారని... త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు రంగనాథ్. తుక్కుగూడలోని చెరువుల ఆక్రమణలపై స్థానికుల ఫిర్యాదు మేరకు సూరం చెరువును పరిశీలించిన కమిషనర్ రంగనాథ్.. సూరం చెరువు కబ్జాదారులపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో గల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీనివాసం, పెద్దకాపు లేఔట్, ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, రెండో వార్డులో గల సచివాలయాలను, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు మీ సచివాలయాల పరిధిలో చేయాల్సిన అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నగరంలోని అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షిస్తూ అనధికారిక లేఅవుట్లు, తదితరాలను గుర్తించి కట్టడి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రమణ, రాజు, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏ.సి.పి.బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

**హైదరాబాద్ పెన్ పవర్:** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 10 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా చెప్పారు. సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి ఎస్పీ భరోసా కల్పించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చుని జిల్లా ఎస్పీ తెలిపారు.

# వాస్తవాలకు దూరంగా ఆర్థిక సర్వే!

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్థిక సర్వే 2024-25.. ప్రభుత్వ నియంత్రణను ఉపసంహరించడమే ప్రధానంగా ప్రస్తావించింది. డిరెగ్యులేషన్ పదం దాదాపు 57 సార్లు ఉచ్చరించిన ఈ నివేదిక దానికి అనుగుణంగా రాతలు, లెక్కలు చూపెట్టింది. గత కొన్నేళ్ళుగా ప్రతి ఏడాది పార్లమెంటుకు వార్షిక బడ్జెట్ ఒక రోజు ముందు అందించే నివేదిక, వాస్తవాలను ప్రతిబింబించకుండా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రూపొందించడం జరుగుతోంది. ఇందులో తప్పు ఏమి ఉంది అనిపించవచ్చు. అయితే, ఈ నివేదిక కేవలం ఆర్థిక రంగంలో కొనసాగుతున్న ఏడాది పరిస్థితులను అంచనా వేసి, అవసరమైన మార్పులను సూచిస్తూ పార్లమెంటు సభ్యులకు ఒక సమాచార పత్రంలాగ ఉపయోగపడేది.

ఆర్థిక రంగం అంచనాలలో వాస్తవాలు కనపడితే విమర్శలు వస్తాయని భయపడిన కేంద్ర ప్రభుత్వం నివేదిక తీరును మార్చేసింది. తన పనితీరును సమర్థించుకోవచ్చు. అయితే, పూర్తిగా భజన చేసే నివేదిక ఇస్తే దానికి అర్థం లేదు. ఆర్థిక సర్వే ముఖ్య ఉద్దేశ్యం ప్రస్తుత ఆర్థిక పరిస్థితి మీద సమాచారం ఇస్తూ, భవిష్యత్తు మీద పూర్తి స్థాయి అంచనా వేసి తగిన సూచనలు రూపొందించడం. దాదాపుగా 2015-16 నుంచి ఆర్థిక సర్వే సామాన్యులకు అర్థం కాకుండా ఉన్నది. ప్రభుత్వం చెప్పేవే ఇందులో ప్రధానంగా తీసుకోవడం పెద్ద లోపం.

గణాంకాలు కొత్త రకంగా చూపెట్టి, అవసరమైన చోట వాస్తవాలు కనుమరుగు చేయటం ఆర్థిక సర్వే లక్ష్యంగా కనపడుతున్నది. కంప్యూటర్ గ్రాఫిక్స్ వాడి అసలు విషయం మరుగుపరిచేందుకు ఈ నివేదిక ప్రయత్నం చేస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలపైన రూపొందించే ఏకైక ముఖ్యమైన నివేదిక ఒక సమాచార సాధనంగా కాకుండా, నివేదిక ఒక ప్రశంసా పత్రంగా మారింది.

ఆర్థిక సర్వేను అభివృద్ధి చేసే బాధ్యత ప్రధాన ఆర్థిక సలహాదారు ( చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్) కార్యాలయం మీద ఉంటుంది. అయితే, ఆర్థిక సలహాదారు స్వతంత్రంగా కాకుండా అధికారిక ఆలోచనలకు అనుగుణంగా ఉండడం శోచనీయం. ఒక ఆర్థికవేత్తకు ఆర్థిక అంశాలలో నైపుణ్యం ఉంటుంది. అయితే, ప్రపంచీకరణ నేపథ్యంలో దేశ ఆర్థికరంగం మీద బహుముఖ ఒత్తిడి ఉంటుంది. వాటన్నింటి గురించి సమాచారం సేకరించి, తగిన పరిశోధన చేసి, ప్రభుత్వ సంస్థల గణాంకాలు జోడించి, విశ్లేషించి ఒక



నివేదిక తయారు చేయాల్సిన సీఈఏ ఆ పని చేయడం లేదు. స్వతంత్రంగా వ్యవహరించడం లేదు.

### దిగుమతుల పెరుగుదల

ఆర్థికాభివృద్ధి అంశాలతో పాటు రాజకీయ విధానాలను ప్రభావితం చేసే సలహాలను కూడా ఇవ్వడం గమనార్హం. భౌగోళిక రాజకీయాలు ఒక కారణంగా దాదాపు 53 సార్లు ప్రస్తావించిన ఈ వార్షిక నివేదిక ఆయా సందర్భాలలో వాస్తవాలను కప్పి పుచ్చడం, ఆయాచిత సలహాలు ఇవ్వడం అలవాటుగా మార్చింది. దేశ ఆర్థిక పటిష్టతకు కీలకంగా పరిగణించే ఎగుమతులు, -దిగుమతుల సమతుల్యత (ట్రేడ్ బ్యాలన్స్) గురించి కేవలం ఒక్కసారి ప్రస్తావించింది ఈ నివేదిక. మొత్తం ఎగుమతులు (2024-25లో మొదటి 9 నెలలు) 602.6 బిలియన్ డాలర్లు కాగా, అదే కాలానికి మొత్తం దిగుమతులు 682.2 బిలియన్ డాలర్లు. అంటే లోటు 79.6 బిలియన్ డాలర్లు. ఈ లోటు పెరిగితే మన ఆర్థిక రంగం మీద పడే దుష్ప్రభావాల గురించి నివేదిక చెప్పడం లేదు.

ట్రంప్ నిర్ణయాల ప్రభావంపై విశ్లేషణ లేదుడిసెంబర్ 2024 చివరి నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 640.3 బిలియన్ డాలర్లు. సెప్టెంబర్ 2024 నాటికి మనకున్న విదేశీ ఋణం 711.8 బిలియన్ డాలర్లు. రాబోయే ఒడుదొడుకులకు ఈ నిల్వలు సరిపోతాయని నివేదిక విశ్వసిస్తున్నది. ట్రంప్ ఆధ్వర్యంలో అమెరికా తీసుకునే నిర్ణయాల వల్ల మన విదేశీ వాణిజ్యం మీద ప్రభావం ఎట్లా ఉంటుంది వంటి అంశాల మీద ఆర్థిక నివేదికలో విశ్లేషణ లేదు.

### ప్రభుత్వ విధాన ఆమోద పత్రంగా...

ఆర్థిక శాస్త్రం జీవితంలో ఒక కోణం మాత్రమే. ప్రజా విధానాలు, విధానాల దిశను నిర్ణయించేటప్పుడు పరిగణనలోకి తీసుకోవలసిన అనేక అంశాలు ఉన్నాయి. ఒకవైపు ప్రపంచ దేశాల ఆర్థిక సమస్యలు, దేశీయ వ్యవసాయ సంక్షోభం ప్రస్తావిస్తూ, భారతదేశం దృఢంగా ఉంది, అభివృద్ధి రేటు పెరుగుతుంది అని ఈ ఆర్థిక సర్వే విశదీకరించడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. అసలు ఈ నివేదికలో కొత్త తరహా లెక్కల మీద సంశయం ఉన్నది. వృద్ధి రేటు ఒక్కటే సమస్య కాదు. వ్యవసాయ ఉత్పత్తుల పరిమాణం పెరిగింది అని చూపుతున్న లెక్కల మీద విశ్వసనీయత లేదు. 2023-24తో పోలిస్తే, 2024-25 ఖరీఫ్ లో అతి ముఖ్యమైన ఆహార ధాన్యాలైన వరి, కంది ఉత్పత్తి వరుసగా 5.9 శాతం, 2.5 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. ప్రకృతి విపత్తుల కారణంగా పంటలు దెబ్బ తిన్నా, మార్కెట్లో పంట తడిచినా కూడా ధాన్యాల ఉత్పత్తి పెరగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒకవైపు ఆహార ధాన్యాల ధరలు పెరుగుతున్నాయని ఒప్పుకుంటూనే ఉత్పత్తి పెరుగుతుంది అనడం అవాస్తవికతకు అద్దం పడుతుంది. ఉత్పత్తి పెరిగితే ధరలు పడిపోవాలి. ఉత్పత్తి తగ్గి ధరలు పెరుగుతున్నాయి కాబట్టే దిగుమతులు పెరుగుతున్నాయి.

### విదేశీ శక్తుల ప్రభావితం

'నవంబర్‌లో ఓఈసీడీ విడుదల చేసిన నివేదికను పరిశీలించడం ద్వారా రైతు మద్దతు విధానాలు ప్రయోజనం పొందవచ్చు' అని ఆర్థిక సర్వే చెబుతోంది. దీనిని బట్టి కూడా ఆర్థిక సలహాదారు కార్యాలయం తన ప్రాథమిక పనిని కూడా చేయడం లేదని స్పష్టమవుతున్నది. భారత వార్షిక ఆర్థిక రంగ 2024-25 నివేదికప్రపంచ బ్యాంకు, ఓఈసీడీ మొదలైన విదేశీ సంస్థల పట్టికలు, గణాంకాలు, డేటాను ఉటంకిస్తుంది. ఇంత పెద్ద దేశంలో స్వతంత్ర ఆర్థిక విశ్లేషణ సంస్థలు లేవా? విదేశీ సంస్థలు చేసే విశ్లేషణలపై మనం ఆధారపడాల్సిన అవసరం ఉందా? ఈ నివేదికలో 'ప్రపంచ బ్యాంకు' అనే పదం 25 సార్లు, 'ఓఈసీడీ' అనే పదం 24 సార్లు, ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) అనే పదాలను 7 సార్లు జపించడం మన దేశీయ ఆర్థిక మేధ 'వలసవాద' బానిసత్వాన్ని స్పష్టం చేస్తున్నది. ఈ నివేదికలో ఒక్కసారి కూడా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ( సీఎంఐఈ)ని సూచించదు. మన దేశంలో సొంత ఆర్థిక సంస్థలు, దేశీయ ఆర్థిక నైపుణ్యం ఉన్నాయి. మేధ ఉన్నది. కానీ, సీఈఏ రూపొందించే ఆర్థిక సర్వేలో వాటి ప్రస్తావన కూడా ఉండడం లేదు. మన ఆర్థికవేత్తలు, పాలకుల ఆలోచనలను విదేశీ శక్తులు ఏ మేరకు ప్రభావితం చేస్తున్నాయో తెలిపే ఒక చిన్న ఉదాహరణ మాత్రమే ఇది!

### నివేదికలో విదేశీ వాసన!

విదేశీ ఆర్థిక రంగాలు ఆదర్శంగా, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాల విస్మరించి, అన్ని రంగాలలో ప్రైవేటీకరణకు, విదేశీ పెట్టుబడులకు ఊతమిచ్చే లెక్కలు, వాదనలతో ఈ ఆర్థిక నివేదిక నిండిపోయింది. సామాన్యులకు, రైతులకు, పేదలకు, మహిళలకు, యువతకు భవిష్యత్తు మీద ఆశ కల్పించే ఆలోచనలు, తగిన విశ్లేషణ, మూల సమస్యల ప్రస్తావన లేకుండా, విదేశీయుల ఆలోచన విధానానికి అనుకూలంగా ఈ ఆర్థిక సర్వే అనేక సూచనలు చేసింది.

### అవినీతికి విరుగుడు పారదర్శకత

ఆర్థిక సర్వే 2024-%-%25 నియంత్రణ సడలింపులో భాగంగా ఒక అడుగు ముందుకు వేసి, నియంత్రణ చట్టాల ఉల్లంఘనలను నేరరహితం చేయాలని సూచిస్తున్నది. అవినీతికి విరుగుడు పాలనలో పారదర్శకత. పాలనలో లోపిస్తున్న పారదర్శకత గురించి కాకుండా ఆర్థిక సర్వే వ్యాపార రంగ అభివృద్ధి పరమావధిగా చెప్పడం విడ్డూరంగా ఉంది. వ్యవసాయ ఉత్పత్తి పుంజుకుంటుంది. ఆహార ద్రవ్యోల్బణం తగ్గుదల అంచనాలు ఉన్నాయి. స్థిరమైన స్థూల ఆర్థిక వాతావరణం ఉన్నది. ఈ మూడు కారణాల వల్ల గ్రామీణ డిమాండ్ పెరిగి స్వల్పకాలిక వృద్ధికి ఊతం ఇస్తుంది అంటున్నది ఈ సర్వే. అయితే, వ్యవసాయ ఉత్పత్తి ఏ విధంగా పుంజుకుంటుంది అనేది చెప్పలేదు.

# అమెరికా బాటలోనే సౌదీ అరేబియా : భారతీయుల విజిటింగ్ వీసాలపై ఏడాది బ్యాన్.. ఎందుకంటే..!

**హైదరాబాద్ పెన్ పవర్:**తమ దేశంలోని అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపింది. భారతీయులకు సంకెళ్లు వేసి మరీ.. యుద్ధ విమానాల్లో ఇండియాలో దింపి వెళుతుంది ఆ దేశం. ఇప్పుడు అమెరికా బాటలోనే సౌదీ అరేబియా సంచలన నిర్ణయం తీసుకున్నది. భారతీయుల విజిటింగ్ వీసాలపై ఏడాది నిషేధం విధించింది. భారత్ తోపాటు మొత్తం 14 దేశాల విజిటింగ్ వీసాలపై బ్యాన్ విధించింది సౌదీ అరేబియా. విజిటింగ్ వీసాలపై సౌదీ బ్యాన్ ఎందుకు.. ఎలాంటి ప్రభావం చూపిస్తుంది అనేది తెలుసుకుందాం..


ఒక సంవత్సరం పాటు విజిటింగ్ వీసాలపై బ్యాన్ విధిస్తూ సంచలన నిర్ణయం ప్రకటించింది సౌదీ అరేబియా.. ఈ బ్యాన్ ఇండియా సహా 14దేశాలకు వర్తించనుంది. ప్రస్తుతం ఉన్న వీసా పాలసీని సవరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది సౌదీ అరేబియా. విజన్ 2030లో భాగంగా అంతర్జాతీయ టూరిస్టులను, ఇన్వెస్టర్లను అకార్చించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన క్రమంలో సౌదీ అరేబియా ఈ నిర్ణయం ప్రకటించడం చర్చనీయాంశం అయ్యింది.

### ఏ అంశాలపై బ్యాన్ ప్రభావం ఉంటుంది:

కుటుంబ సంబంధాలపై ప్రభావం: సౌదీ అరేబియాలో నివసిస్తున్న ఇతర దేశీయులకు ఫ్యామిలీని కలిసేందుకు ఇబ్బంది అయ్యే అవకాశం ఉంది. పర్యాటకంపై ప్రభావం: ఈ సస్పెన్షన్ ఈ దేశాల నుండి వచ్చే పర్యాటక ఆదాయాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది, ఎందుకంటే

తరచుగా వచ్చే విజిటర్స్ సౌదీ అరేబియాకు ప్రయాణించేందుకు ఆసక్తి చూపకపోవచ్చు.

దౌత్య సంబంధాలు: సౌదీ అరేబియా తీసుకున్న ఈ నిర్ణయం ప్రభావిత దేశాలతో దౌత్యపరమైన సంబంధాల మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.




**బిజినెస్ ట్రావెల్ :** సౌదీ అరేబియాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలు లేదా సౌదీ సంస్థలతో భాగస్వామ్యం ఉన్న కంపెనీలపై ప్రభావం ఉంటుంది, ఎందుకంటే తరచూ సౌదీకి ప్రయాణించాలంటే ఖర్చు పెరిగే అవకాశం ఉంది.

**టూరిజం :** సౌదీ అరేబియా టూరిస్ట్ ఫ్రెండ్లి దేశంగా ప్రాజెక్ట్ చేసుకుంటున్న క్రమంలో ఈ సస్పెన్షన్ టూరిజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సౌదీకి టూరిజం ద్వారా వచ్చే ఆదాయంపై కూడా ప్రభావం ఉంటుంది